SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 25 జూలై 2022



జనసేనతో నా ప్రయాణం ...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు మరియు సిద్ధాంతాలు నచ్చి, జనసేనాని చూపించిన సేవామార్గంలో కరోనా సమయంలో చేసిన సేవలకుగాను "8 జాతీయ అవార్డులు" అందుకున్న మరియు దాదాపు "125 ఫేస్ బుక్ అకౌంట్స్" రన్ చేసి అలానే కొన్ని "వేల వాట్సప్ గ్రూప్స్" రన్ చేసి, జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో "395 క్రియాశీలక సభ్యత్వాలు" చేయించినటువంటి ప్రకాశం జిల్లాకు చెందిన, ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభించి జిల్లా కార్యదర్శిగా ఉన్న "కళ్యాణ్ ముత్యాల" గారితో ఈనాటి "జనసేనతో నా ప్రయాణం". జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

శతఘ్నిన్యూస్: నమస్కారం కళ్యాణ్ ముత్యాల గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

కళ్యాణ్ ముత్యాల: మాది ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గం వంగూరు పట్నం, మాది మధ్యతరగతి కుటుంబం. నాన్నగారు బిజినెస్ చేస్తారు అమ్మగారు గృహిణి. నేను బీటెక్ చదువుకున్నాను.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

కళ్యాణ్ ముత్యాల: నేను చిన్నప్పటినుంచి పవన్ కళ్యాణ్ గారి అభిమానిని, ఆయన చేసే సేవా కార్యక్రమాలు చూస్తూ ఆయన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకుని నేను ఒక సైనికుడిగా జనసేన పార్టీతో రాజకీయాల్లోకి వచ్చాను.

శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

కళ్యాణ్ ముత్యాల: మన రాష్ట్రాన్ని పరిపాలించిన రెండు కుటుంబాల వల్ల వాళ్ల కుటుంబాలు, వాళ్ళ వ్యాపారాలు బాగుపడ్డాయి కానీ ఒక సగటు పేదవారు పేదవారిగానే మిగిలిపోయారు. ఆ రెండు కుటుంబాల అభివృద్ధి తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందలేదు. ఒక్క పవన్ కళ్యాణ్ గారి వల్ల మాత్రమే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని భావించి నేను జనసేనలో చేరడం జరిగింది. నేను 2014 నుండి 2016 వరకు సోషల్ మీడియాలో పార్టీ కోసం వర్క్ చేశాను. దాదాపు 125 ఫేస్ బుక్ అకౌంట్స్ రన్ చేశాను. అలానే కొన్ని వేల వాట్సప్ గ్రూప్స్ రన్ చేశాను. దాదాపు ఆ రోజుల్లో నాలుగు ఫోన్స్ యూస్ చేసేవాడిని. 2016 తర్వాత నేను గ్రౌండ్ లెవెల్ లో పార్టీ కోసం వర్క్ చేస్తున్న సమయంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారి సపోర్టు మరింత ప్రోత్సాహం ఇచ్చింది. అలానే ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ గారు మరియు జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగ సభ్యులు కృష్ణ మోహన్ నల్లబల్లి గారు మొదటి నుండి అండగా నిల్చారు. నా వర్క్ ని గుర్తించిన ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారు సాధారణ కార్యకర్తనైన నన్ను జిల్లా కార్యదర్శిగా చేసారు. అందరిని కలుపుకుంటూ ఒంగోలు నియోజవర్గంలో రియాజ్ గారి ఆదేశానుసారం పార్టీ కోసము నా వంతు కష్టపడుతూ ముందుకు వెళ్ళడం జరుగుతుంది.

శతఘ్నిన్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?

కళ్యాణ్ ముత్యాల: బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు తీసుకుని వెళ్లాలి అనే ఆయన తపన. మాటలు చెప్పే నాయకుడు కాదు మా కళ్యాణ్ గారు, ఆచరణలో చూపించేవాడు మా కళ్యాణ్ గారు. జనసేన పార్టీలో మహిళలకు, బడుగు బహీనవర్గాలకు పెద్దపీట వేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆయన నాయకత్వంలో మాత్రమే అభివృద్ధి చెందుతుంది అని బలంగా నమ్మేవాడిని నేను. అధికారంలో లేకుండానే సమస్యలపై బలంగా మాట్లాడే మా నాయకులు అధికారంలోకి వస్తే ఇంకా మంచి పనులు చేస్తారు అని నేను బలంగా నమ్ముతాను.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 25 జూలై 2022



శతఘ్ని న్యూస్: జనసేన సిద్ధాంతాలపై మీ అభిప్రాయం?

కళ్యాణ్ ముత్యాల: ఈరోజుల్లో రాజకీయమంటే డబ్బుతో ముడిపడి ఉన్న బంధం. కానీ జనసేన పార్టీలో సామాన్యులు కూడా ఒక నాయకుడిగా ఎదగవచ్చు. మా నాయకుడు మాకు నేర్పింది ఒక్కటే... సమస్యపై పోరాటం. కొన్ని పార్టీల లాగా ఎలక్షన్ టైంలో మాత్రమే జనం దగ్గరికి వెళ్ళి డబ్బులు పంచి ఎలక్షన్ లో నెగ్గాలి అని ఆలోచించే పార్టీ కాదు. నిత్యం ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకోసం పోరాడుతూ ఉంటుంది.

శతఘ్ని న్యూస్: ఒంగోలు నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

కళ్యాణ్ ముత్యాల: 2019 ఎలక్షన్ తర్వాత ఒంగోలు నియోజకవర్గంలో ప్రజలు నాయకులను గమనిస్తూ ఉన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న వెంటనే జనసేన పార్టీ స్పందిస్తూ ఉంది. కరోనా సమయంలో ఒంగోలులో జనసేన పార్టీ తరపున చాలా సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. అందుకు గాను నేను ఎనిమిది జాతీయ అవార్డులు అందుకోవడం జరిగింది.

మా
జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. నేనున్నాను మీకు అని ఒక భరోసా

అదే విధంగా భగీరథ కెమికల్స్ కంపెనీ వల్ల కాలుష్యానికి గురవుతున్న ప్రాంతాన్ని సందర్శించి ధర్నా చేయటం జరిగింది. అదేవిధంగా ఈ విషయమై ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ గారి ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అలానే షేక్ రియాజ్ గారి ద్వారా లైసెన్స్డ్ సర్వేయర్స్, గోపాల మిత్ర వారి సమస్యలను కూడా పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. ఈ విధంగా ప్రజలలో స్పందన చాలా బాగుంది రానున్న రోజుల్లో చాలామంది నాయకులు జనసేనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు. దీనికి ఉదాహరణ ఈ మధ్యన చేసినటువంటి క్రియాశీలక సభ్యత్వాలు. ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన మా నియోజకవర్గంలో వచ్చింది. రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గంలో జనసేన బాగా బలపడుతుంది అని నా ప్రగాఢ విశ్వాసం.

శతఘ్ని న్యూస్: మీరు చేసే కార్యక్రమాలకు మరియు మీకు ఏమైనా సమస్యలు వస్తే మీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారి సహకారం ఎలా ఉంటుంది?

కళ్యాణ్ ముత్యాల: కష్టపడి పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి మా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ గారు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఏ కార్యక్రమం చేయాలనుకున్నా మా నియోజకవర్గంలో మీరు చేయండి నేనున్నాను మీకు అని ఒక భరోసా అందిస్తున్నారు. ఈ మధ్యన మా నియోజకవర్గ ఎమ్మెల్యే గారి ఇంజనీరింగ్ కాలేజీ కార్యక్రమంలో కొంతమంది పవన్ కళ్యాణ్ గారి అభిమానులు జనసేన జెండా ఎగరవేసి పవన్ కళ్యాణ్ గారి సాంగ్స్ పెట్టుకుని నాట్యం చేశారు. ఆ వీడియోస్ ని నేను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకుగాను మా నియోజకవర్గ ఎమ్మెల్యే తమ్ముడు నాకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా నాపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. వెంటనే మా జిల్లా అధ్యక్షులు రియాజ్ గారు స్పందించి నాకు అన్ని విధాల న్యాయ సహాయ సహకారాలు అందించారు. నాకే కాదు మా జిల్లాలో ఉన్నటువంటి ఏ కార్యకర్తకైనా ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందిస్తారు.

శతఘ్ని న్యూస్: జనసేన తరపున మీరు చేసినటువంటి కొన్ని కార్యక్రమాలను తెలుపగలరు?

కళ్యాణ్ ముత్యాల: కరోనా సమయంలో మా నియోజకవర్గంలో నేను, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ గారు, జిల్లా కార్యదర్శి చనపతి రాంబాబు గారు, ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు గారు, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆర్ కె నాయుడు ముత్యాల గారు, దండే అనిల్ కుమార్ గారు, ఇమ్మడిశెట్టి దేవి గారు, అరవింద్ బాబు ముత్యాల, తెలగంశెట్టి సుబ్బారావు గారు, తోట శబరి,రాజేష్ వడ్డీ గారు, కృష్ణ తిరుమలశెట్టి గారు, ఈదుపల్లి నాగరాజు గారు మరియు ఇంకా కొంత మంది కలసి ఒక టీమ్ గా అయి ఒంగోలు నియోజకవర్గ వ్యాప్తంగా బియ్యం, కిరాణా సామాను, శానిటైజర్, మాస్క్ లు అందరికీ పంచిపెట్టడం జరిగింది. మన పార్టీ నా లేదా పక్క పార్టీనా అని తారతమ్యం చూడకుండా అందరికీ మానవత్వంతో అందించడం జరిగింది. అలానే పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ఒకే టీం విజయవంతం చేస్తూ ముందుకు వెళ్తున్నాము.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 25 జూలై 2022

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలురైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

కళ్యాణ్ ముత్యాల: జనాలలో స్పందన చాలా బాగుంది మేము రైతులతో గాని పెద్దవాళ్లతో గాని మాట్లాడుతుంటే ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. ఇప్పటివరకు ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తే మీకు అది చేస్తాం ఇది చేస్తాం అని చెఒతారు తప్ప ఎవరు ఏమీ చేయలేదు. అధికారంలోకి వచ్చిన వాళ్ళు కూడా మా సమస్యలపై స్పందించిన వారు లేరు. ఆయన మాకు ఇచ్చిన లక్ష రూపాయల కంటే మీకు నేను ఉన్నాను అనే భరోసా వాళ్ళకి బలంగా మనసుకు హత్తుకుంది. ఇది చాలా బలంగా జనం లోకి వెళ్లింది. ఇది చాలా మంచి కార్యక్రమం. ఈ రోజుల్లో ప్రజల సొమ్ము ప్రజలకి ఖర్చుపెట్టడానికి ఆలోచిస్తున్న సమయంలో తన సొంత డబ్బుతో కౌలు రైతులకు న్యాయం చేయాలనే ఆలోచన చాలా చాలా అభినందనీయం.

395 క్రియాశీలక సభ్యత్వాలు చేసాను. దాదాపు 125 ఫేస్ బుక్ అకౌంట్స్ రన్ చేశాను. అలానే కొన్ని వేల వాట్సప్ గ్రూప్స్ రన్ చేశాను

శతఘ్ని న్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

కళ్యాణ్ ముత్యాల: మా నియోజవర్గంలో నేను సుమారుగా 395 క్రియాశీలక సభ్యత్వాలు చేయించాను. ఈ క్రియాశీలక సభ్యులను, జనసైనికులను నాయకులను అందర్నీ కలుపుకుంటూ పార్టీ కోసము నా వంతు పని చేస్తాను.

శతఘ్ని న్యూస్: జనవాణి కార్యక్రమంపై మీ అభిప్రాయం చెప్పండి?

కళ్యాణ్ ముత్యాల: ఇది చాలా మంచి కార్యక్రమం చాలామంది వారి యొక్క సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితిలో పవన్ కళ్యాణ్ గారు ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేయడం చాలా గొప్ప నిర్ణయంగా భావిస్తున్నాను. మా జిల్లా నుంచి కూడా మేము కొన్ని సమస్యలను కనిగిరి ఫ్లోరైడ్, వెలుగొండ ప్రాజెక్ట్, పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కళ్యాణ్ గారు నేనున్నాను అని ఒక భరోసా మాకు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి చాలా మంచి స్పందన వస్తుంది. చాలా మంది పెద్దలు టీ షాప్ దగ్గర మాట్లాడుకుంటే విన్నాను. విని చాలా ఆనందపడ్డాను.

శతఘ్ని న్యూస్: అక్టోబర్ నుండి పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

కళ్యాణ్ ముత్యాల: తప్పకుండా పవన్ కళ్యాణ్ గారి యాత్ర ప్రభావం ఈ రాష్ట్ర పైన, ఈ రాష్ట్ర రాజకీయాల పైన ఊహించిన దానికంటె కూడా ఎక్కువగా ఉంటుంది. మన రాష్ట్ర రాజకీయం పవన్ కళ్యాణ్ బస్ యాత్ర తర్వాత మారిపోతుంది. ఈ ప్రభుత్వంతో విసిగిపోయిన ప్రజలు జనసేన రాక కోసం ఎదురుచూస్తున్నారు.

శతఘ్ని న్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

కళ్యాణ్ ముత్యాల: 2019 లో చూస్తే ఇప్పుడు మనం చాలా బలంగా ఉన్నాము. అందుకు ఉదాహరణ ఈ మధ్య జరిగిన పంచాయతీ ఎన్నికలు కాని, మున్సిపల్ ఎన్నికలు కానీ మనం ఒక్క ఉదాహరణగా చెప్పుకోవచ్చు మరియు చాలా నియోజకవర్గాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. సమస్య ఉన్నచోట జనసేన చాలా బలంగా పోరాటం చేయడం వల్ల ప్రజలను జనసేనపై ఒక నమ్మకం ఏర్పడింది. జనసేన అంటే సామాన్యుల పార్టీ అని అర్థమవుతుంది. మన పార్టీ జనబలం ఉన్న పార్టీ. మిగిలిన పార్టీలలా ఎలక్షన్ టైంలో మాత్రమే కనిపించే పార్టీ కాదు. 2019లో మొదటిసారి ఎన్నికలలో పోటీ చేయడం వల్ల మనకు సరైన రాజకీయ అవగాహన లేకపోవడం వల్ల జనబలాన్ని ఓట్ రూపంలో మార్చలేకపోయాము. కానీ ఈసారి కచ్చితంగా మేము విజయం సాధిస్తాం. జనసేన ప్రభుత్వాన్ని స్థాపిస్తాం.

శతఘ్ని న్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

కళ్యాణ్ ముత్యాల: 2019 ఎలక్షన్ ముందు వరకు ఈ మీడియా కూడా పవన్ కళ్యాణ్ గారి కార్యక్రమాలు గాని జనసైనికులు చేస్తే కార్యక్రమాలు కానీ చూపించేవారు కాదు. ఇప్పుడిప్పుడే కొన్ని కొన్ని మీడియా సంస్థలు కొద్దికొద్దిగా మన పార్టీ కార్యక్రమాలను చూపిస్తున్నాయి కానీ ఇది మన పార్టీకి సరిపోదు. ప్రస్తుతం మనకు సోషల్ మీడియా మరియు మీలాంటి వాళ్ళు సపోర్ట్ మాత్రమే ఉంది. మీలాంటివారు మరి కొద్దిగా ప్రయత్నించి పార్టీ కార్యక్రమాలను జనాలకు తీసుకువెళ్తే బాగుంటుంది. ఒకానొక సమయంలో అసలు జనసేన పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయా అని జనాల్లో ఉండేది, సోషల్ మీడియా మరియు మీ లాంటి వారు చేస్తున్న సపోర్టు మరియు కొన్ని మీడియా సంస్థలు చూపిస్తున్న జనసేన పార్టీ కార్యక్రమాల వల్ల చాలామందికి మన పార్టీ గురించి ఒక అవగాహన ఏర్పడింది. ఆ రెండు కుటుంబాలకు మీడియా సపోర్టు బాగుంది వాళ్లు అధికారంలో ఉండగా అవినీతి సొమ్ముతో మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతానికి మనకున్న సోషల్ మీడియాను, సపోర్ట్ చేస్తున్న ఛానల్స్ ని మరియు మీ లాంటి వాళ్ళ సపోర్టు తీసుకుని ముందుకు వెళ్లాలి.

శతఘ్ని న్యూస్: శతఘ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

కళ్యాణ్ ముత్యాల: పార్టీకి ఏమన్నా చెయ్యాలని మీ యొక్క ప్రయత్నం చాలా అద్భుతం మరియు అభినందనీయం. మీ విలువైన సమయాన్ని పార్టీ కోసం వెచ్చించి అన్ని నియోజకవర్గాల నుంచి వార్తలను సేకరించి మీరు పత్రికలో ప్రచురించే విధానం చాలా బాగుంది. మీరు ఇదేవిధంగా మరింత ముందుకు వెళ్ళండి మంచి మీకు సహాయం సహకారం ఎల్లవేళలా అందజేస్తాం.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు కళ్యాణ్ ముత్యాల గారు. మరొకరితో "జనసేనతో నా ప్రయాణం" లో మళ్ళీ కలుద్దాం.